సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 12, మార్చి 2024 పేజీలు - 8

# పీడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

*నల్గొండ జిల్లా బ్యూరో*

సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం శాలిగౌరారం ఎస్ఐ, సిబ్బంది సమన్వయంతో కట్టంగూరు గ్రామానికి చెందిన గాధగోని సైదులు, గాధగోని జానకి రాములు అశోక్ లేలాండ్ వాహనం నందు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ఆకారం గ్రామానికి చెందిన శ్యామల నాగరాజు వద్ద నుండి 93 బస్తాలు అనగా 46.5 క్వింటాళ్లు బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా వాహనాన్ని పట్టుబడిచేసి సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేశారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం పోలీస్ శాఖ నిరంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని అన్నారు.

# మొదటి రోజు యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సీఎం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పాడ్యమి సోమవారం నుండి ఫాల్గుణ శుద్ధ ద్వాదశి గురువారం తేది : 21.03.2024 వరకు శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహింపబడుచున్నవి. బ్రహ్మోత్సవములలో భాగంగా సోమవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము శ్రీ విష్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధన కార్యక్రమములు శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారముగా ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయణీకులు ఈ వేడుకలను అత్యంత వైభవముగా నిర్వహించిరి. ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి, కుటుంబ సమేతముగా విచ్చేసి వారి తరపున శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రములు సమర్పించి బ్రహ్మోత్సవములలో మొదటి కార్యక్రమమైన స్వస్తివాచనము దీపప్రజ్వలనతో ప్రారంభించిరి. ఇట్టి కార్యక్రమములో గౌరవ భట్టివిక్రమార్క, ఉప ముఖ్యమంత్రి, కొండాసురేఖ, దేవాదాయ, అటవీశాఖామాత్యులు, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భారీనీటిపారుదల శాఖామాత్యులు, గౌరవ బీర్ల అయిలయ్య, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు, గౌరవ కుంభం అనిల్ కుమారెడ్డి భువనగిరి శానన నభ్యులు వేముల వీరేశం, నకిరేకల్ శాసనసభ్యులు, గౌరవ మందుల సామెల్, తుంగతుర్తి శాసనసభ్యులు, గౌరవ సందీప్ రెడ్డి, జెడ్.పి. చైర్మన్, గౌరవ తరుణ్ జోషి, ఐ.పి.ఎస్., రాచకొండ పోలీస్ కమీషనర్, గౌరవ హనుమంత్ కె.జెండగె, కలెక్టర్, కె.జ్యోతి, దేవాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ప్రభుత్వ ప్రాధామ్య

# పథకాల సత్వర అమలుపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో భాగంగా ఈ వారం సైతం ఎప్పటిలాగే ఫిర్యాదుదారులు వారి వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి భూముల సమస్యలు, తదితర అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుని విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ముఖ్యమంత్రితో కలసి బ్రహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

వివరాలు 8లో

# పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

*నల్గొండ జిల్లా బ్యూరో*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపై ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని, ఫిర్యాదుదారునిక భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. భాదితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

### రంజాన్ మాసం సందర్భంగా ఎఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో

# పీస్ కమిటీ సమావేశం

*నల్గొండ జిల్లా బ్యూరో*



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమవారం నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో వివిధ మత పెద్దలతో నల్గొండలోని సఫూర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మన భాతర దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పరస్పరం మాతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు.

మిగతా 2లో

సూర్య



# కామ్రేడ్ తోట్ల మల్సూర్ ఆశయ సాధనకు కృషి చేయాలి




అమరజీవి తొట్ల మల్సూర్ గారు

నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రైతంగ పోరాట యోధుడు కల్లుగీత కార్మిక సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మండల తొలి మాజీ జెడ్పిటిసి కామ్రేడ్ తొట్ల మల్సూర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోనీ కామ్రేడ్ స్మారక భవనంలో తొట్ల మల్సూర్ 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో 1924వ సంవత్సరంలో మల్లయ్య కనకమ్మల తొలి సంతానంగా నిరుపేద గీతా కార్మికుల కుటుంబంలో జన్మించారు. చిన్నతనంలోనే పాలేరుగా జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి భూస్వాముల పెత్తందారీ విధానాలను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఏర్పడిన గుత్ప సంఘంలో సభ్యుడిగా తన 17వ ఏట ఉద్యమంలో చేరారు. నాటి సూర్యాపేట ప్రాంత కమ్యూనిస్టు ఆర్గనైజర్లు మద్దికాయల ఓంకార్, భీమ్ రెడ్డి నరసింహారెడ్డిల శిక్షణలో కమ్యూనిస్టు గెరిల్లాగా మారి దళ సభ్యుడిగా పనిచేశారు. మొదట బిఎన్ దళంలో ఉన్న అతను దళ నాయకుడు స్థాయికి ఎదిగారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామి వ్యవస్థకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి రద్దు చేసి దున్నేవానికి భూమి, గీసే వారికి చెట్టు నినాదం చేసినారు. తుంగతుర్తి నియోజకవర్గం ఎడారిగా మారిన ఆనాడే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి నియోజకవర్గానికి సాగు తాగు నీరు అందించాలని కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి తో ఎన్నో పోరాటాలు చేశారు. రైతాంగానికి, కార్మికులకు, కర్షకులకు అండగా ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర అతనిది. నల్లగొండ వరంగల్ ఖమ్మం కరీంనగర్ జిల్లాలోని గీత కార్మికులను సంఘటితంగా ఐక్యపరిచారు.దొరలు భూస్వాముల దౌర్జన్యం నుండి విముక్తి కోసం చెట్టు పన్ను భూమి యజమాని పన్ను, అడ్డ పన్ను పేరుతో రకరకాల పనులు వృత్తిమీద వేసి అనేక ఇబ్బందులకు గురి చేస్తూ మన తెలంగాణ ప్రాంతంలో వేలంపాటలకు వ్యతిరేకంగా బొమ్మగాని ధర్మ బిక్షం కల్లెపు వెంకటయ్య దేశిని చిన్న మల్లయ్య బైరు మల్లయ్య వీరి నాయకత్వంలో వృత్తి రక్షణకై జరిగిన పోరాటాలలో పాల్గొన్నారు.ఆయన కర్ణాటక లోని గుల్బర్గా జైల్లో తర్వాత మహారాష్ట్రలోని జల్నా జైలు లో ఎన్నో సంవత్సరాలు జైలు జీవితాలు గడిపాడు.జైల్లోనే విద్య అభ్యసనాన్ని నేర్చుకున్నారు.తుంగతుర్తి డివిజన్లో దేశ్ముఖ్ జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి లాంటివారి భూస్వామ్య విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారు.మండల తొలి జడ్పిటిసిగా గెలుపొంది ప్రజా సేవలు చేశాడు.అతని జీవిత చరిత్రను పోరాట చరిత్రను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ కోసం పార్టీ చేసే ప్రతి ఉత్సవంలో పాల్గొనాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాట మండల కార్యదర్శి శంకర్ రెడ్డి, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్తయ్య, జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి, మండల నాయకులు బొజ్జ శ్రీను, శ్రీనివాస్ రెడ్డి ముండ్ల సంజీవ పులుసరి వెంకట ముత్యం, తొట్ల లింగయ్య, తొట్ల ఆనంద్, బాణాల విజయభాస్కర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# పీస్ కమిటీ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)



మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ముస్లీం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసంలో మసీదు వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్బీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సత్యనారాయణ, టూ టౌన్ సిఐ డానియల్, ఎస్సైలు పట్టణ పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నరు.

# మిర్యాల దేవాలయం చైర్మన్‌గా రామచంద్ర రావు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని రెండో భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గా గోరుగంటి రామచంద్ర రావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దరిపెల్లి వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ చైర్మన్‌గా మేంచు వెంకన్న, డైరెక్టర్లుగా ఏర్పుల కొమరమల్లు, కాసం ప్రసాద్, ఇరుగు దివ్య, కాట్ల రేణుక, కొమ్ము రవీందర్ లను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు సామేల్ ఎన్నిక కాబడిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మన్నెం దశరద, నాయకులు ఇరుగు కిరణ్, యామగాని రమేష్, వేల్పుల లింగయ్య, గుణగంటి వెంకన్న, ఆనంతుల శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హొటల్ యజమాని సపావట్ వెంకటేష్ తండ్రి సపావట్ బిక్షం ఇటీవల మృతి చెందగా సోమవారం వారి దశ దినకర్మకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పన్నాల మల్లారెడ్డి, అంజయ్య, లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, బంటు బద్రి, సాయి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాగులపహాడ్ శివాలయంలో

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఐ రవీందర్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగులపహడ్ గ్రామంలోని త్రికూటేశ్వర ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా ప్రారంభమై కొనసాగుతున్న జాతర ఉత్సవాలను ఎస్ఐ రవీందర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు దేవయ్య, రాయి రమేష్, గోవర్ధన్, సిబ్బంది సాయి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌యస్ మండల పార్టి ఉపాధ్యక్షులు

## బాదమోని శ్రీనివాస్ గౌడ్



డిండి,మేజర్‌న్యూస్; బిఆర్‌యస్ మండల పార్టి ఉపాధ్యక్షులు బాదమోని శ్రీనివాస్ గౌడ్ సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రేస్ పార్టిలో తమ అనుచరులతో కలిసి చేరారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలో విలేక్లతో మాట్లాడుతు బిఆర్‌యస్ పార్టిలో సరైన గుర్తింపు లేనందున, పార్టి మార వలసి వచ్చిందని తెలిపారు. పార్టి ప్రాథమిక సభ్యేత్వానికి, మండల పార్టి ఉపాధ్యక్ష పదవికి రాజినామ చేస్తు మండల పార్టి అధ్యక్షులకు పంపినట్లు తెలిపారు. పార్టి మారిన వారు పోలం ఈశ్వర్, రామలక్ష్మన్, నూకం శ్రీను, హుసేన్, పర్వతాలు, హబీబ్, ఆరవింద్, శాలి, వెంకటేశ్, అనిల్, తిరుపతయ్య తదితరులున్నారు. పార్టిలో చేరిన వారికి ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రేస్ పార్టి కండువాలు కప్పి పార్టిలోనికి ఆహ్వానించారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



కోదాడ, మేజర్ న్యూస్ : యర్రవరంలో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణ కుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 8 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు వివరించారు. తూమాటి వరప్రసాద్ రెడ్డి, రేవూరి వెంకటాచారి, మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, బాషబోయిన భాస్కర్, ప్రత్యేకాధికారి డాక్టర్ నాగేంద్రబాబు, లతీఫ్, వెంకటేశ్వర్లు, నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# యాదాద్రిభువనగిరి జిల్లా ప్రదాన కార్యదర్శిగా చందా మహేందర్ గుప్తా



భువనగిరి మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శిగా భువనగిరి పట్టణంనకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు చందా మహేందర్ గుప్తాను జిల్లా బిజెపి ఆద్యక్షులు పాశం భాస్కర్ నియామకపు ఉత్తర్వును అందించారు.ఈ సందర్బంగా పలువురు జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెల్పారు.ఈ సందర్బంగా నూతనంగా నియమితులైన చందా మహేందర్ గుప్తా మాటలాడుతు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు.జిల్లా వ్యాప్తంగా బిజెపి పార్టీ కృషికి తన వంతుగా కృషి చేస్తానని,కేంద్రంలోని నరేంద్రమోడీ చేస్తున్న ప్రభుత్వ మరియు సంక్షేమ కార్యక్రమములను ప్రజల ముంగిటకు తీసుకుపోతానని తెల్పారు.

## డిండి చేరువులో యువకుడి శవం

### ఉద్యోగం లేదని మనస్తాపంతో ఆత్మహత్య





డిండి, మేజర్న్యూస్ ; డిండి ప్రాజేక్టులో పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న దురదృష్టకర సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెల్లితే డిండి చేరువులో చేపల వేటగాల్ల సమాచారం మేరకు యస్.ఐ. రాజు తమ సిబ్బందితో వెల్లి అంగతకుని శవమని బయటికి తీసి చూడగా అతని జేబులో ఆదారకార్డు వుండడంతో వివరాలు తేలిసాయని, పేరు చెరుపల్లి గిరిష్ తండ్రి గోపాల్ గ్రామం మునుగోడు అని వివరాలు వుడడంతో, వారి కుటంబ సభ్యులకు తేలియజేశారు. కటుంబ సభ్యులు , యస్. ఐ. రాజు తెలిపిన వివరాల ప్రకారం హతుడు గిరిష్ (30) ఏ ఉద్యోగం లేక వివాహం కాక తిప్ర మనస్తాపంతో వుండే వాడని గత రెండు రోజుల క్రితం శ్రీశైలం వెలతాను అని ఇంటిలో చేప్పి వెల్లాడని తీర ఇలా శవమై తేలాడని అన్నారు. పోస్టుమార్టం కోసం శవాన్ని దేవరకొండ ప్రభుత్వ సుపత్రికి తరలించారు. హతుని సోదరుడు చెరుపల్లి కిరణ్ పిర్యాదు మేరకు కేసు నామోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ తులిపారు.

## భారీగా రేష్ బియ్యా పట్టివేత



శాలిగౌరారం మేజర్ న్యూస్ః మండలంలోని ఆకారం గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు. కట్టంగూర్ గ్రామానికి చెందిన గాదగోని సైదులు, గాదగోని జానకి రాములు టీఎస్ 05 యుఎఫ్ 6292 గల వాహనంలో ఆకారం గ్రామానికి చెందిన శ్యామల నాగరాజు వద్ద నుండి 47 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా నల్గొండ టాస్క్ఫోర్స్ సిబ్బంది సహాయంతో పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కుష్ఠవ్యాదిగ్రస్తుల గుర్తింపు ఉద్యమము-2024

భువనగిరి మేజర్న్యూస్ఃకుష్ఠవ్యాదిగ్రస్తుల గుర్తింపు ఉద్యమము-2024ను భువనగిరి పట్టణంలోని అర్బన్కాలనీలో జిల్లా వైద్యధికారి ఆద్వర్యంలో ప్రారంబించారు. ఈ కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా ఈనెల 11నుండి 24 వరకు అంటే 14 రోజులు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుంది. ఈ



కార్యక్రమమును జిల్లా ఉప వైద్యధికారి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఈ సర్వే ప్రతి గ్రామములో ప్రతి ఆశా వర్కర్ 20నుంచి 25 ఇండ్లు సర్వే చేయాలని, అనుమానితులను గుర్తించి స్దానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి పంపడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో 704 టీమహ్సా సర్వే చేయడం జరుగుతంది.

## ఎస్సీ, ఎస్టీ పాడి రైతులకు 20శాతం సబ్సీడితో గడ్డి కత్తిరించే యంత్రాలు

### - డా॥వి.సదానందం



భువనగిరి మేజర్న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ పాడి రైతులకు 20శాతం సబ్సీడితో కూడిన గడ్డిని కత్తిరించే యంత్రాలు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు వైధ్యాధికారి డా॥వి.సదానందం తెల్పారు. ఈ సందర్భంగా మాటలాడుతు పశు గ్రాసాలు సాగు చేసే పాడి రైతులకు ఈ గడ్డి కత్తరించే యంత్రాలు పశుగ్రాసంను వృదాకాకుండ చేస్తుందని తెల్పారు. పశువులు తినడానికి కూడ అనువుగా ఉంటుందని తెల్పారు. 3ఎచ్పి సామర్ధ్యం మరియు 3 బ్లేడ్స్తో పని చేసే ఈ యంత్రం పూర్తి విలువ రూ॥48వేలే కాగ ,సబ్సీడిలో 20శాతం పోను రూ॥38వేలలో దొరుకుతుందని తెల్పారు.కావలసిన పాడి రైతులు తన వాటగా రూ॥38వేల డి.డి రూపంలో అప్లికేషన్ ఫారంతో పాటు,ఆధార్ కార్డు,కుల ద్రువికరణ పత్రం జత చేసి జిల్లా పాడి పశు వైధ్యాధికారి కార్యలయంనకు పంపాలని తెల్పారు.

## చండూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా అనంత చంద్రశేఖర్ గౌడ్

### నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చండూర్ మేజర్ న్యూస్ః చండూర్ మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా అంగడిపేట గ్రామానికి చెందిన అనంత చంద్రశేఖర్ గౌడ్ నియమిస్తున్నట్లు మునుగోడు శాసన సభ్యులు రాజగోపాల్ రెడ్డి సోమవారం నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ గిరిబాబు, కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేశ్ యాదవ్, జనార్ధన్, నల్లగంటి మల్లేశం, కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, జనార్ధన్ తదితరులున్నారు.

## ఎరుకల నాంచారమ్మ జాతరకు నిధులు మంజూరు చేయండి

### - కుతాడి సురేష్

భువనగిరి మేజర్న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా పోచంపల్లి మండల పరిదిలోని పిల్లాయిపల్లి గ్రామములో వెలసిన ఎరుకుల నాంచారమ్మ జాతరను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ జాతరకు తెలంగాణ ఎరుకుల సంఘం రాష్ట్ర కమీటి ఆద్వర్యంలో హైద్రాబాద్లోని మాసబ్ ట్యాంక్ ట్రైబల్ కమీషనర్ కార్యలయంలో నిధులకు సంబందించిన వినతి పత్రంను ఇచ్చారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లోకిని రాజు,రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కోనేటీ నర్సింహ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్ష నరసింహ,మందలాపురం



గోపాల్,వనం రమేష్,రాయపురం వెంకటేశ్వర్లు,యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్,నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరసింహాలు పాల్గోన్నారు.

## తొట్ల మల్సూర్ జీవితం ఆదర్శనీయం

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం



నాగారం మేజర్ న్యూస్ః తెలంగాణ సాయుధ పోరాట యోధులు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు తొట్ల మల్సూర్ జీవితం ఆదర్శనీయం అని సిపీఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాగారం మండల కేంద్రంలో తొట్ల మల్సూర్ 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఉప్పల మల్సూర్ నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సిఐటియు మండల కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు, మహి ళా సంఘం నాయకురాలు యశోద, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మెడికల్ షాపుల్లో డ్రగ్స్ అధికారుల తనిఖీలు

### రూ. 33 లక్షల విలువైన మందులు స్వాధీనం





కోదాడ, మేజర్ న్యూస్ : డ్రగ్స్ కంట్రోల్ డీజీ కమల్హాసన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు మెడికల్ షాపుల్లో 9 మంది అధికారులు 4 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. గోదాముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన మందులను, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మందులను చట్టప్రకారం స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మందుల విలువ రూ. 33 లక్షలు ఉంటుందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ రాజవర్ధనాచారి, ఏడీ కె దాసు, జి ప్రసాద్, జి.సురేందర్, సోమేశ్వర్, అశ్విన్ బాలకృష్ణ, కిరణ్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య



# ఆర్థిక సహాయం అందజేసిన ఎన్నారం పాఠశాల బృందం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బాచుప్పల గ్రామానికి చెందిన మద్ది మల్లేష్.(ముగురు అమ్మాయిల తండ్రి) ఇటీవల బండి మీద నుండి కింద పడడంతో తలకి బలమైన దెబ్బ తగలడం వల్ల హైదరాబాద్ ప్రైవేట్ హాస్పటల్‌లో అతనికి బ్రెయిన్ సర్జరీ కోసం,6లక్షల వరకు ఖర్చు అయింది. ఎన్నారం పాఠశాలలో తన ఇద్దరు అమ్మాయిలు చదువుతున్నారు, వారి స్థితిని గమనించి, ఆపదలో అత్యవసర సమయాల్లో మానవత్వంతో ఓ ప్రాణాన్ని బ్రతికించడం కోసం వారి కుటుంబానికి ఎంతో కొంత అండగా నిలబడాలనే ఆలోచనతో, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఇతర ఆప్త మిత్రులు కలిసి పోగుచేసిన 52వేలరూపాయాల ఆర్థిక సహాయంగా ఉపాధ్యాయ బృందంతో సోమవారం వారి నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగేష్, సహకరించిన ధాతలు జహంగీర్, అరుణ, నర్సిరెడ్డి, విజయ, జ్యోతి, శేఖర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడిగా దుర్గయ్య నియామకం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్న పేట మండల బీజేపీ అధ్యక్షుడిగా తుమ్మలగూడెం గ్రామానికి చెందిన పల్లపు దుర్గయ్యను నియమించిన్నాట్లు. బిజెపిజిల్లా అధ్యక్షుడు పాశం బాస్కర్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లపు దుర్గయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో నన్ను మండల అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు పాశం బాస్కర్‌కు, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.

# శివాలయంలో స్వామివారి ఉత్సవ సేవ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 16,66,267.



# ముగిసిన నాగులపహాడ్ జాతర

## క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసిన ఎస్ఐ రవీందర్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ప్రఖ్యాత, పురాతన నాగులపహాడ్ శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన జాతర ఉత్సవాలు సోమవారం రాత్రి పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాపోటీలు వాలీబాల్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు కోదాడ, తడకమళ్ల, తృతీయ, చతుర్థ బహుమతులు పిల్లలమర్రి, నాగులపహాడ్ టీంలు, కోలాటంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పాచ్యనాయక్ తండా, చిలుకూరు, తృతీయ, చతుర్థ బహుమతులు సింగోనితండా, ఎన్ అన్నారం టీంలు, కబడ్డీలో మొదటి, ద్వితీయ స్థానాలలో దోసపహాడ్, హుజూర్నగర్, తృతీయ, చతుర్థ బహుమతులు చిలుకూరు, నాగులపహాడ్ టీంలు గెలుపొందాయి. ఈ సందర్భంగా బహుమతుల దాతలు విజేతలకు ఎస్సై పెరిక రవీందర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం గ్రామములోని వీధుల వెంట దేవతమూర్తుల విగ్రహాలను ఆటపాటల నడుమ, భజనలు నిర్వహిస్తూ ఊరేగింపు చేశారు. గ్రామములోని ప్రతీ ఇంటికి లడ్డు, పులిహెూర, ప్రసాదం ఉచితంగా పంపిణీ చేశారు. అవాంఛనీయ సంఘటనలు ఏవి జరగకుండా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించినదుకు ఉత్సవ కమిటీకి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో సంకర మద్ది రాఘవరెడ్డి, తండ బిక్షం, దామోదర్ రెడ్డి, సంకర మద్ది శ్రవణ్ రెడ్డి,కొండ జానకిరాములు వైస్ చైర్మన్లు ఒగ్గు దేవయ్య, పోగుల జానయ్య, కమిటీ సభ్యులు సంకర మద్ది నిరంజన్ రెడ్డి, సంకర మద్ది పుల్లారెడ్డి, ఏపూరి నగేష్, ఎదుల రామిరెడ్డి, కుర్రి శ్రీనివాసు, కందుకూరి నరేష్, నారాయణ కృష్ణారెడ్డి, రాయిాలి శ్రీనివాస్, రాయి రమేష్, గోవర్ధన్ నంద్యాల హరీష్ రెడ్డి, మీసాల నాగయ్య, శ్రీనివాస్ రెడ్డి, పిఈటీలు శ్రీనివాస్, మైసయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్సీ కవిత

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : అగ్రవర్ణాలకు సంభందించిన సీఎం రేవంత్ ఇవ్వాళ యాదాద్రి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టిని, మంత్రి కొండ సురేఖను అవమానించారు. వాళ్ళను తక్కువ ఎత్తులో కూర్చోబెట్టి అవమానించారు. ఇది చాలా దౌర్భాగ్యం. సీఎం రేవంత్ వెంటనే క్షమాపణలు చెప్పాలి. అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్తే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారు అని రేవంత్ అవమానించారు. అప్పుడు ఓపిక పట్టినం. ఇవ్వాళ సాక్షాత్తు యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా దళితుడి అయిన భట్టిని రేవంత్ అవమానించారు. సీఎం భట్టికి, కొండ సురేఖకు క్షమాపణలు చెప్పాలి. ఇవ్వాళ మహిళకు 47 శాతం రిజర్వేషన్లుతో ఉద్యోగాలు ఇచ్చాం అని సీఎం రేవంత్ అబద్ధాలు చెప్పారు. గురుకులాల్లో 85 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసీఆర్ జీవో ఇచ్చారు. దాన్ని కాంగ్రెస్ వాళ్లు తీసేసారు. సీఎం చెప్పేవాన్ని అన్ని అబద్ధాలే. యువతను మభ్యపెట్టాలని సీఎం చూస్తున్నారు. విద్యార్థులను మోసం చేయొద్దు. బీసీలకు మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలి. అందుకే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నాం. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకంటే ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. అందరికి అండగా ఉంటాం.




# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసిన ప్రమోద్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ః యాదగిరిగుట్ట బ్రహోత్సవాలకు హజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ,ఉమ్మడి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని పిసిసి ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ కలసినారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు యాదగిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.

# కన్నుల పండగగా శ్రీశ్రీశ్రీ బసవ లింగేశ్వర స్వామి కళ్యాణం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ బసవ లింగేశ్వర స్వామి దేవాలయ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారము దేవాలయ చైర్మన్ మన్నె వెంకట్ రెడ్డి, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీ బసవలింగేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహెూత్సవానికి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు స్వామివారి కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించి అనంతరము కొత్త మైసయ్య గౌడ్, యాదమ్మ, కొత్త శ్రీధర్ గౌడ్, లావణ్య సౌజన్యంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ బోదాసు శీను, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పల్లెర్ల పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శి గంగ దారి మురళి కృష్ణ, సహాయ కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, సంయుక్య కార్యదర్శి జూపల్లి లింగస్వామి, కోశాధికారి ఎర్ర కొండల్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కంబాలపల్లి సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోరుగంటి రవీందర్, కొసనం శేఖర్ యాదవ్, పల్లెల రమేష్ యాదవ్, సిద్ధగోని లింగస్వామి గౌడ్, వెంకటేశం, గ్రామపంచాయతీ మాజీ పాలకమండలి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న పండుగలో పాల్గోన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని హుస్నేబాద్‌లో కొలువున్న మల్లన్న దేవాలయంలో సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మరియు భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గోన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, మల్లన్న ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు మల్లన్న ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపైన ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్ధించినట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో ఆలయ కమీటి అధ్యక్షులు సత్యనారాయణ,మహేష్,శ్రీశైలం,హరినాధ్,కృష్ణ,మహేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఎరుకల నాంచారమ్మ జాతరకు నిధులు మంజూరు చేయాలని వినతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మాసబ్ ట్యాంక్ ట్రైబల్ డైరెక్టర్ ఇవి నరసింహ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకినీ రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్ష నరసింహ, మందలాపురం గోపాల్, వనం రమేష్, రాయపురం వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గంగరబోయిన వెంకన్న సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా కమలాకర్, సహాయ పర్యవేక్షకులుగా షేక్ బడే సాబ్‌లు హాజరైనట్లు వారు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఇండ్ల ప్రసాద్, కార్యదర్శిగా గుర్రాల భరత్, డైరెక్టర్లుగా ఇండ్ల వెంకన్న, ఇండ్ల శ్రీను, ఇండ్ల లింగయ్య, ఇండ్ల రవీందర్, గుర్రాల రఘు, ముడుపు సత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఎంపిల ఎన్నిక పై కసరత్తు



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల విషయమై నల్లగొండ, భువనగిరి బిఆర్‌ఎస్ నేతలతో సమావేశమై చర్చలు సాగించారు. మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు, రమావత్ రవీంద్ర కుమార్, గాదరి కిషోర్ కుమార్, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత, నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల కృష్ణారెడ్డి తదితర ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా దర్శనం వేణు కుమార్



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా దర్శనం వేణు కుమార్ నియమితులయ్యారు. మునుగోడు మండల గూడపూర్ గ్రామానికి చెందిన దర్శనం వేణు కుమార్‌ను సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్శిత్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అంద జేశారు. దర్శనం వేణు కుమార్ బాల్య దశ నుండి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా, విద్యార్థి దశలో ఏబివిపి కార్యకర్తగా, గూడపూర్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా, మండల కార్యవర్గ సభ్యుడిగా, మండల ఉపాధ్యక్షుడిగా, మండల ప్రధాన కార్య దర్శిగా, ఆనంతరం బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గా, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్య డిగా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, బీజేవైఎం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు బిజెపి జిల్లా కార్యదర్శిగా పని చేశారు. సేవలను గుర్తించిన జిల్లా నాయకత్వం నన్ను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ ఎదుగుదలకు నిరంతరం పాటు పడతానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్శిత్ రెడ్డికి, జిల్లా కార్యవర్గానికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు యన్‌యస్.యు.ఐ

## ఆద్వర్యంలో పరిక్షా సామగ్రి పంపిని

డిండి,మేజర్‌న్యూస్; మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల , ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్ధి విద్యార్ధులకు సోమవారం యన్‌యస్‌యుఐ ఆద్వర్యాన రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ పరీక్షల సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు విద్యార్ధులు పరిక్షలను ప్రశాంతంగా వ్రాయాలని, అత్యదిక మార్కులు సాదించి మీ కుటంబాలకు, మీ పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధి నాయకులు గడ్డమీది సాయి, కాంగ్రెస్ నాయకులు నూకం వెంకటేశ్, పొల వెంకటేశ్, మల్లేష్, నరేష్, గెల్వయ్య, అజయ్, అనిల్, పాటశాలల ప్రదానోపాద్యాయులు పాల్గోన్నారు.



# చండూరు మండల పార్టీ అధ్యక్షులుగా కోరిమి ఓంకారం

## నియామక పత్రాలు అంద జేస్తున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



చండూర్ మేజర్ న్యూస్ ః మండల పార్టీ అధ్యక్షులుగా ఉడతలపల్లి గ్రామానికి చెందిన కొరిమి ఓంకారంను నియమిస్తున్నట్లు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోమవారం నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన చండూరు మండల పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ మండలంలోని అన్ని గ్రామాలకు సముచిత స్థానం కల్పిస్తూ పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని, నా ఎన్నికకు కృషి చేసిన జిల్లా, మండల పార్టీ సీనియర్ నాయకులకు, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, కోడి శ్రీనివాసులు, కావల ఆంజనేయులు, ఎండీ సుజావుద్దీన్, సాపిడి రాములు, బొమ్మరబోయిన సైదులు, తదితరులున్నారు.

# మోత్కూర్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

## ఎమ్మెల్యే మందుల సామెల్



మోత్కూర్ మేజర్ న్యూస్ ః మోత్కూర్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం మోత్కూర్ మున్సిపాలిటీ సాధారణ, బడ్జెట్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని, మురికి కాలువల నిర్మాణానికి పనులు త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ నీటి ఎద్దడి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన 19 కోట్ల 84 లక్షల 66 వేల రూపాయల ఆదాయము, వ్యయమును అంచనా వేసినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి వెంకటయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావును కాంగ్రెస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు గులాం ఎస్దాని ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయకులు బాబా, ఎండీ జాఫర్, కమాల్, సంతోష్, రోషన్ పాల్గొన్నారు.



# వాంబే ఇళ్ల కేటాయింపు అక్రమాలపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలి

## కృష్ణానగర్ కట్ట మైసమ్మ వాంబే వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



హిమాయత్నగర్, మేజర్ న్యూస్: క్రూఎష్ణానగర్ కట్ట మైసమ్మ వాంబే ఇళ్ల కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలపై హైదరాబాద్ కలెక్టర్ చే జుడిషియల్ విచారణ జరిపించి ,గూడు లేని పేదలకు న్యాయం చేయాలని క్రూఎష్ణానగర్ కట్ట మైసమ్మ వాంబే వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు సుదర్శన్, గడ్డం ఎబెల్, ఎం.జనార్ధన్ విఆర్.విజయ్ కుమార్ రాజు మాట్లాడారు. గత 40 ఏళ్లుగా స్థానికంగా పూరి గుడిసెలు వేసుకొని, తమ స్తోమత తగ్గట్టుగా రేకులు కామ పక్కా ఇండ్లను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న 693 మందికి అప్పటి ప్రభుత్వం ఫారం డి పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు. కొంతకాలం తర్వాత శాశ్వత నివాసం కోసం అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాంబే వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన పక్కా ఇళ్లను నిర్మించేందుకు రెవెన్యూ శాఖ ద్వారా తమకు ఇచ్చిన పట్టాలను తీసుకున్నారని తెలిపారు. వాంబే ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం 11 బ్లాక్ లను ఏర్పాటు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, కానీ ప్రభుత్వం ఇల్లు కేటాయించక ముందే కొంతమంది ఆక్రమించుకొని ఆక్రమించుకొని అక్కడ నివాస ముంటున్నారని తెలిపారు. ప్రభుత్వానికి పట్టాలు ఇచ్చి అర్హులైన ఇల్లు లేని పేదవారు దాదావు 60 కుటుంబాల వరకు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఇల్లు లేక వీదినపడ్డ ఈ కుటుంబాలను ఆదుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బివి.వెంకట్రావు, అసోసియేషన్ ప్రతినిధులు సయ్యద్ సలీం, మడుగుల జనార్ధన్ పాల్గొన్నారు.

# టెట్‌తో పాటు టీచర్ పోస్టులు 24వేలకు పెంచాలని విద్యాశాఖ కమిషనర్ కార్యలయం ముట్టడి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్: డీఎస్సీ తో పాటు టెట్ నిర్వహించాలని మరియు 24వేలకు టీచర్ల పోస్టులు పెంచాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. క్రూఎష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యలయం ముట్టడించి ఆందోళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ముట్టడి కార్యక్రమానికి రాష్ట్ర బి.సి యువజన సంఘం అధ్యక్షులు, నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీలం వెంకటేష్ అధ్యక్షతన వహించిన ఈ ధర్నాలో డీఎస్సీ తో పాటు టెట్ నిర్వహించడం సాంప్రదాయమని అభిప్రాయపడ్డారు. గతంలో మన రాష్ట్రం ప్రతిసారి డీఎస్సీ తో పాటు టెట్ నిర్వహించారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, ఛత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ లలో డీఎస్సీ తోపాటు టెట్ వేశారు. టెట్ పాస్ కాకుండా టీచర్ పోస్టు రాయడానికి అర్హత రాదు. టెట్ వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. నిరుద్యోగులను ఉద్దేశించి ఆర్ క్రూఎష్ణయ్య ప్రసంగిస్తూ.... టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. టెట్ కాకపోతే డీఎస్సీ కి అర్హత లేదు. టెట్ నిర్వహించి ఆరు నెలలు గడిచింది. గత టెట్ పరీక్షలో కేవలం 10 శాతం మంది మాత్రమే పాసయ్యారు. 90 శాతం మంది ఫెయిలయ్యారు. బి.ఎడ్ ,డి ఈ డి పాసైన వారు 7 లక్షల మంది ఉన్నారు. కానీ వారిలో టెట్ పాస్ అయిన వారు కేవలం 3 లక్షల మంది మాత్రమే ఉన్నారు. టెట్ రాయటానికి 4 లక్షల మంది ఉన్నారు. గత నోటిఫికేషన్ తర్వాత రెండు బ్యాచ్ ల బీఈడీ ,డి ఈ డి పాసయ్యారు. అలాగే 90 శాతం మంది ఫెయిల్ అయినవారు ఉన్నారు. లేకలేక డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తున్నారు. గత నోటిఫికేషన్ లో తక్కువ పోస్టులు యున్న కారణంగా చాలామందికి టెట్ రాయలేదు. గత టెట్ లో సిలబస్ మారినందున టెట్ లో అర్హత సాధించలేదు. చాలామంది టీచర్స్ కు ప్రమోషన్ పొందడం లేదు ఇప్పుడు టెట్ రాసి పాస్ అయితే ప్రమోషన్ అర్హత పొందుతారు. టెట్ వేయడం వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. బి.ఎడ్ , డి ఈ డి పాసైన నిరుద్యోగులు టెట్ వెయ్యనందుకు తీవ్ర ఆగ్రహం అసంతృప్తితో ఉన్నారు. ఒక అవకాశం కోల్పోతామని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. డీఎస్సీ, టెట్ ఒకేసారి వేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమీలేదు. కావున వెంటనే టెట్ నోటిఫికేషన్ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.స్కూల్ అసిస్టెంట్ పోస్టులు చాలా తక్కువగా యున్నది. బిఈడి చేసిన వాళ్ళు 4లక్షలకు పైగా యున్నారు. కాని పోస్టులు చాలా తక్కువ 2200 మాత్రమే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు యున్నవి. 75శాతం ప్రమోషన్ల ద్వారా ఇవ్వరాదని దీనిని 25 శాతంకు తగ్గించాలని, మిగతా డైరెక్ట్ రికట్ మెంట్ కోటా కింద భర్తీ చేయాలని కోరారు.




ఎందుకంటే బి.ఎడ్ వారికి ఎస్ జి టి ఒస్తులకు అర్హత లేకుండా చేశారు. బిఈడి వారికి మిగిలినవి స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు తప్ప మిగతా పోస్టులకు అర్హత లేదు. బిఈడి చేసిన వారికి చాలా అన్యాయం జరుగుతుందన్నారు. 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించాం. ఇది సరికాదు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని డీఎస్సీ టీచర్ పోస్టులు 24వేలకు పెంచి భర్తీ చేయాలని విజ్ఞప్తి. స్కూల్ అసిస్టెంట్ టీచర్ పోస్టుల భర్తీలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం లోపం భూయిష్టంగా ఉంది. డైరెక్ట్ రికట్మెంట్ కోటాను 30% నుండి 70% కు పెంచాలి. పక్క రాష్ట్రమైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లో 70 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోట ఉంది. గతంలో కూడా ఎక్కువగా ఉంది. ఇప్పుడే తగ్గించి ఉన్నారు. పైగా బి.ఎడ్ వారికి ఎస్ జి టి పోస్టులకు అర్హత లేదు. కేవలం స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులు మాత్రమే అర్హత యుంది. నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా ఈ కోటాను 70% కు వునరుద్ధించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రస్తుతం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకే డీఎస్సీ ప్రకటించారు. కానీ 24వేలకు పైగా టీచరు పోస్టులు ఉన్నాయి. టీచర్ పోస్టులు సంఖ్య కూడా తక్కువగా వేశారు. సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని ఖాళీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తారు. . ఈ కార్యక్రమంలో పెద్ద యెత్తున నిరుద్యోగులతో పాటు జాతీయ బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు జి. అనంతయ్య, బీసీ విద్యార్థిసేన అధ్యక్షులు వేముల రామక్రూఎష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేతలు ఉదయ్ నేత, మట్ట జయంతి గౌడ్, కోతులారం క్రూఎష్ణ, నిరుద్యోగ జేఏసీ నేతలు చందు, సందేశ్, శివ, హరిణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని 10వ వార్డులో సోమవారం టేక్ మహీంద్రా రోడ్డులో రూ. 23 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ బొంగూనురి నవిత శ్రీనివాస్ రెడ్డితో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృాఎద్ధికి ఎల్లవేలలా క్రూఎషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా క్రూఎషి చేస్తున్నామని తెలిపారు. చేపట్టిన అభివృాఎద్ధి పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, గోపాల్ రెడ్డి, భారత్ కుమార్, సీనియర్ నాయకులు బొంగూనురి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ నాయక్, నాయకులు క్రూఎష్ణయ్య, నాగరాజు, నాయుడు, అరవింద్, శ్రీనివాస్, మల్లేష్, స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ జిల్లాలో 68,454 మంది నిరక్షరాస్యుల గుర్తింపు-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో నవ భారత సాక్షరత కార్యక్రమంద్వారా నిర్దేశించిన లక్ష్యంను పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తిగా సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్ అన్నారు. సోమవారం లక్డికాపూల్‌లోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు నిర్వహించిన నవ భారత సాక్షరత కార్యక్రమంపై నిర్వహించిన కన్వర్జెన్స సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 68,454 మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు పట్టణ ప్రగతి సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 935 మందిని అక్షరాస్యులుగా చేయాలని నిర్ణయించడం జరిగిందని,నిర్దేశించిన లక్ష్యంను పూర్తి చేసేందుకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తగిన సహకారం అందించాలని ఆయన సూచించారు. నవ భారత సాక్షరతా కార్యక్రమంను కేంద్ర ప్రభుత్వం ప్రయోజిత కార్యక్రమమని 2022-27వరకు ఐదు సంవత్సరాలపాటు అమలయ్యేలా ప్రకటించడం జరిగిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 60ః40 నిష్పత్తిలో నిధులు ఖర్చు పెడుతాయని,15-35 సంవత్సరాల వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా స్వచ్ఛంధ సేవాకార్యక్రమమని,ఇందులో 8వ,9వ తరగతి చదువుతున్న పిల్లలు,రిటైర్డ్ ఉద్యోగులు, అంగన్‌వాడి టీచర్లు, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్,జి.హెచ్.ఎం.సి.(ఎస్.హెచ్.జి.),నిర్వహించే కార్యక్రమమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,వయోజన విద్యా డి.డి. నాగలక్ష్మి, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,ఏస్సీ వెల్ఫేర్ డి.డి. పెరిక యాదయ్య,డి.ఎం.డబ్ల్యు.ఓ. ఇలియాజ్ అహ్మదబి.సి. డబ్ల్యు.ఓ. జి. ఆశన్న,డి.టి.డబ్ల్యు. కోటాజి, సికింద్రాబాద్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవోలు,పలువురు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రియో లైట్స్ శ్రేణి - సీలింగ్ లైట్లు, బాటెన్స్ ల్యాంప్స్ ఆవిష్కారంతో హోమ్ లైటింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించిన క్రాంప్టన్




హైదరాబాద్, మేజర్ న్యూస్: నాణ్యత, లైటింగ్లో మార్గదర్శక ఆవిష్కరణలలో తన నిబద్ధతకు ప్రసిద్ధి చెం దిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మీ నివాస స్థలాలను అధునాతన, అసమాన శైలితో వునర్నిర్వచిస్తోంది. క్రాంప్టన్ తన సరికొత్త ప్రీమియం శ్రేణి, ట్రియో లైట్స్ శ్రేణిని ప్రారంభించింది. పరిశ్రమలో మొదటగా, ట్రియో రేంజ్ ఒకే ఉత్పత్తి నుండి మూడు విభిన్న లైటింగ్ అనుభవాలను అందిస్తుంది. సీలింగ్ లైట్లు, బ్యాటెన్ల మొదలుకొని ల్యాంప్స్ వరకు ప్రతి ఒక్కటి కూడా అటు అలంకారణ, ఇటు పని తీరు అవసరాలు రెండింటినీ తీర్చడానికి వీలుగా చాలా జాగ్రత్తగా రూపొందించబడింది. ఇళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్లు, చిన్న కార్యాలయాలతో సహా వివిధ సెట్టింగ్లకు అనువైంది. ట్రియో శ్రేణి ఎల్ఈడీ లైట్లు కార్యాచరణ, రిఫైన్డ్ శైలితో నివాస స్థలాలను ఎలివేట్ చేస్తాయి. వివిధ స్పేసెస్ ను ప్రకాశవంతం చేయ డం మాత్రమే కాకుండా ఆ సమయంలో అవసరానికి సరిపోయే లైటింగ్ అనుభవాన్ని సృాఎష్టించాలని కూడా మేం విశ్వసిస్తున్నాం. అందుకే, ప్రజలు తమ ఇళ్లు కార్యస్థలాలలో లైట్లతో నిమగ్నమయ్యే విధానాన్ని వునర్నిర్వచించటానికి ట్రియో శ్రేణి సెట్ చేయబడింది. టెలివిజన్ / ప్రజంటేషన్ వీక్షణ అనుభవాన్ని మె రుగుపరచడానికి థియేటర్ వెచ్చదనం, వర్క్ స్పేస్ ఫోకస్ లేదా వేడుక ఉత్సాహాన్ని పెంచడానికి, మా కొత్త శ్రేణి ఆయా స్పేసెస్ కు కేవలం వెలుగునివ్వదు. ఇది స్విచ్ యొక్క ప్రతి క్లిక్తో మీ ఇంటిని మెరుగుపరు స్తుంది. ఈ బహుముఖ లైటింగ్ అనుభవాలు ఒకదానిలో ఒకటిగా మారి మా వినియోగదారుల జీవితాల పై సానుకూల ప్రభావం చూవుతుందని మేం విశ్వసిస్తున్నాం అని అన్నారు. పని మరియు అధ్యయనానికి అనువైన ఫోకస్ మోడ్లోని ఫోకస్డ్ కూల్ వైట్ లైట్ నుండి, థియేటర్ మోడ్ లోని వెచ్చని పరోక్ష కాంతి వరకు, అన్వైండింగ్ మరియు సినిమాటిక్ అనుభవాలకు అనువైనది మరియు రెండింటినీ కలిపి స్నేహితులు, కుటుంబ సభ్యులతో ప్రత్యేక క్షణాల కోసం హైబ్రిడ్ మోడ్ ట్రియో శ్రేణి కేవలం ఒక స్విచ్ క్లిక్తో పరివర్తన ప్రభావాన్ని అందిస్తుంది.

# మున్సిపల్ చైర్మన్‌కి ఘన సన్మానం



మోత్కూర్ మేజర్ న్యూస్ః శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యుల అధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుజ్జం కవిత లక్ష్మీనర్సింహ్మారెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ మున్సిపాలిటీ ఫండ్ నుండి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఓకరగా ఇట్టి విషయంపై చైర్మన్ స్పందిస్తూ ఆలయ అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వెంటక్ కారుపోతుల, ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, అభివృద్ధి కమిటీ మెంబర్ కోమటి మత్స్యగిరి, సభ్యులు మొరిగాల రాజయ్య, కోల శ్రీనివాస్, బుర్ర నర్సయ్య, ఉయ్యాల అంజయ్య, కోమటి జనార్ధన్, కూరెళ్ల శ్రీరాములు, కొప్పుల రవీందర్ రెడ్డి, నాగేష్, బీసు మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్వోదయ నూతన కమిటీ ఎన్నిక



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః

తెలంగాణ రాష్ట్ర సర్వోదయ భూదాన్ కమిటీ ఏర్పాటు చేయడానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ నేరేడుగొమ్ము మండల సంబంధించిన ఈ కమిటీలో సభ్యులుగా తీసుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు రమావత్ సోమ్లా, ఉపాధ్యక్షులు అరేకంటి రాములు, రాత్లావత్ కమిటీ, ప్రధాన కార్యదర్శి ముక్కముల్ల చిన్న బాలయ్య, కార్యదర్శి అమరా చందు, వెంకటేశ్వర్లు, కోశాధికారి బాణావత్ భరత్, సహకార్యదర్శులు ఎస్‌కె బషీర్, కాకునూరి రవి, ప్రతినిధి వడ్యా_ దశరథ్, కార్యవర్గసభ్యులు రాత్లావత్ అంజి, మండల, రాష్ట్ర సంబంధించిన వివిధ వర్గాలకు చెందిన భూధాన్ భూములు రాష్ట్రంలో 17 లక్షల తొమ్మిది వేల ఎకరాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయక్‌తో పాటు జిల్లాలోని వివిధ మండలాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ శంకుస్థాపన పనులనే ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః 34వ వార్డు శ్రీ వెంకటేశ్వర కాలనీ థర్డ్ ఫేస్‌లో గల పార్కు శంకుస్థాపన పనులను నల్లగొండ పురపాలక సంఘం చైర్‌పర్సన్ బుర్రి



శ్రీనివాస్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. 34వ వార్డు కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ 20 లక్షల రూపాయలతో చేపడుతున్న పార్కు చుట్టుపక్కల ప్రహారీగోడ, పార్కు మంజూరు చేయడం జరిగినది. భవిష్యత్తులో కాలనీలో గల సమస్యలను తీర్చుతామని తెలిపారు. కాలనీలో గల పిల్లలకు మహిళలకు వృద్దులకు అందరికి పార్కు అందుబాటులోకి రానుందని తెలిపారు.

# ఎ.కె. ఖాన్ నేతృత్వంలో ఎఎస్పీ రాములనాయక్‌కి వినతి పత్రం సమర్పణ



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ ః డా. ఎ.కె ఖాన్ నేతృత్వంలోని పీస్ కమిటీ సభ్యుల ప్రతినిధి బృందం నేషనల్ షరీఫ్, ఇస్మాయిల్ ఖాన్ వారు, బి. రాములు నాయక్ అదనపు పోలీస్ సూపరింటెండెంట్, కె. శివరాం రెడ్డి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నల్గొండ, రమేష్ రెడ్డి డిఎస్పీ జిల్లా స్పెషల్ బ్రాంచ్ వారికి హోటళ్లను రంజాన్ మాసంలో 24 గంటలు తెరిచి ఉంచడానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

# శివాలయ నిర్మాణానికి 50 వేల చెక్కు అందజేత



శాలిగౌరారం మేజర్ న్యూస్ ః మండలంలోని మనిమద్దె గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ 50 వేల 116 రూపాయల చెక్కును ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులకు సోమవారం అందజేశారు. శివాలయ నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం అదృష్టంగా ఉందన్నారు. రామకృష్ణగౌడ్ గత సంవత్సరం నుంచి మండలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నూతనంగా నిర్మించ్చ ఆలయాలకు తనవంతు సహకారాన్ని అందిస్తున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

శాలిగౌరారం మేజర్ న్యూస్ః మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని శాలిగౌరారం జెడ్పిటీసీ ఎర్ర రణీల యాదగిరి అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పిటిసి రణీల యాదగిరి పాల్గొని కేక్‌కట్‌చేసి మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అధికారులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైధ్యాధికారిణి డాక్టర్ శిల్ప, సిహెచ్‌వో వెంకటేశం, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో చోరి

శాలిగౌరారం మేజర్ న్యూస్ః

మండలంలోని బైరవునిబండ ప్రభుత్వ పాఠశాలలో బ్యాటరీలు దొంగిలించబడిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలకు వరసగా మూడు రోజులు సెలవులు రావడంతో పాఠశాల మూసివేయడం జరిగిందన్నారు. సోమవారం తిరిగి పాఠశాల ప్రారంభం కాగా గదిలో ఉన్న మన ఊరు – మన బడి కింద మంజూరైన ఎక్సైడ్ బ్యాటరీలు 6 దొంగిలించారని తెలిపరు. ఇట్టి విషయం శాలిగౌరారం ఎస్సైకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

నల్గొండ జిల్లా బ్యూరో

ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి భి. భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 9ః30 గంటల నుండి మధ్యాహ్నం 12ః30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, నల్గొండ జిల్లాలోని 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తరగతి పరీక్షల టైం టేబుల్ ను జత చేశారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు.

# ముఖ్యమంత్రితో కలసి బ్రహోత్సవాలలో పాల్గోన్న ఎమ్మెల్యే



భువనగిరి మేజర్న్యూస్ఃయాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహోత్సవా సందర్భంగా సోమవారం బ్రహోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దంపతులతో పాటు,మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,వీరేశంతో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్రెడ్డి కూడ పాల్గోన్నారు.

### సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు

# నూతన సీసీ రోడ్డు వేయించిన ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి, మేజర్న్యూస్ : మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలకు గత 30 సంవత్సరాలుగా పాఠశాల వెళ్ళుటకు గతుకుల రోడ్డుతో పాదా చార్యులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. దీనితో పాటు వానాకాలం వస్తే పెద్ద పెద్ద గుంతలతో బురదమయం కావడంతో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది కూడా ఎన్నో కష్టాలు చవిచూశారు. ప్రిన్సిపాల్ శ్యామలత అడిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ విద్యార్థుల ప్రయోజనాల దృష్ట తక్షణమే ఎన్ఆర్ఈజీఎస్ పథకములో 10 లక్షల రూపాయలు కేటాయించి సీసీ రోడ్డు పని పూర్తి చేయించడం జరిగింది. పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు మేధావులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# పోలీస్ స్టేషన్కు చేరుకున్న పది పరీక్ష ప్రశ్నాపత్రాలు

నూతనకల్, మేజర్న్యూస్ : ఈనెల 18వ తారీకు నుండి నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్న పత్రాలు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్కు సోమవారం చేరినట్లు మండల విద్యాధికారి రాములు నాయక్, ఎస్ఐ జూకురు సైదులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నాపత్రాలను స్టేషన్లో భద్రపరచి సబ్జెక్టుల వారిగా పరీక్ష కేంద్రాలకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షలను కట్టుదిట్టంగా నడపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# రెయిన్బో స్కూల్లో టీచర్స్ డే వేడుకలు

### విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థితి రావాలి ఎంపీపీ కొండూరు భవాని డైరెక్టర్ కాజ నవాజ్





చింతపల్లి, మేజర్న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వరనగర్ రెయిన్బో స్కూల్లో టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థితికి రావాలని ఆమె అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యకు పెద్దపీట వేస్తుందని ఆమె అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 6000 పాఠశాలను మూసివేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పాఠశాలను తెరిపించి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆమె అన్నారు. ది రెయిన్బో స్కూల్ యజమాన్యం ఎంపీపీ భవానినీ ఘనంగా సన్మానించారు. విద్యార్థులు టీచర్గా పాత్ర నిర్వహించారు. నల్లగొండ జిల్లా కలెక్టరగా పోల హర్షిత, డి.ఈ.ఓ.గా అల్వాల చరణ్ తేజ, ఎంఈఓగా, పాఠశాల అధ్యాపకులుగా విద్యార్థులు పలు పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఖాజా నవాజ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి స్కూలుకి, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆయన అన్నారు. స్కూల్ అద్దాపకులు కలమ్మ, శంకర్, యాదయ్య, పిఐటి రమేష్ తదితరులు ఉన్నారు.



చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్గా పోల హర్షిత స్కూల్ వేడుకల్లో పాల్గొన్నారు.

# మేళ్లచెరువు శివాలయంలో రెవిన్యూ ఆఫీసర్

మేళ్లచెరువు మేజర్న్యూస్ః ఆదివారం నాడు 5రోజుల మహాశివరాత్రి జాతరలో భాగంగా మేళ్లచెరువు మండలానికి చెందిన రెవిన్యూ ఆఫీసర్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతరలో భాగంగా స్వామి వారిని దర్శించుకోవడం చాలా భక్తిపరవశంగా ఉందని తెలిపారు.



# మల్లన్న గుట్టపై ఘనంగా అగ్నిగుండాలు



రామన్నపేట, మేజర్న్యూస్ : మండలంలోని నిదానపల్లి గ్రామంలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన (చిన్న శ్రీశైలం)మల్లన్నగుట్ట బ్రహ్మోత్సవాల్లో భాగంగా బెతోజి సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి అర్చక బృందం చే ఆదివారం అర్ధరాత్రి స్వామి వారి పల్లకి సేవలు, తెల్లవారుజామున అగ్నిగుండాలు అనంతరం గెలుపు కార్యక్రమం తో మల్లన్న గుట్ట బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ పి.మల్లయ్య, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య, ఎంపీ ఓ అంజిరెడ్డి, చీఫ్ స్పెషల్ ఆఫీసర్ ఏ నాగిరెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ గుత్తా నర్సింహ్మారెడ్డి, పంచాయతి కార్యదర్శి సుమన్, కొండ మల్లేశం గౌడ్, కడారి స్వామి యాదవ్, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, భాష మల్ల బాలరాజు, కొడతా నరేష్, పున్న అమరేందర్, బొడ్డుపల్లి మహేష్, భక్తులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ మేజర్న్యూస్ ః సోమవారం దేవరకొండ మండల ముదిగొండ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవంలో పాల్గొని అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింత నతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గంలోని ప్రజలందరిపై శ్రీ వీరభద్ర స్వామి చల్లని దీవెనలు, ఆశీస్సులు ఉండాలని స్వామివారిని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జానీ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, పిఏసీఎస్ చైర్మన్లు జాల నరసింహారెడ్డి, దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎంపీటీసీ జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కాముల వెంకటయ్య గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిని తీర్చాలని మేళ్లచెరువు ఎంపీడీవోకి వినతి

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః హేమ్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలో గత 2 నెలలుగా నీటి ఎద్దడి సమస్య ఉన్నందున బోరు బావులు, భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. కావున మండల పరిషత్ అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కొత్త బోర్వెల్స్గాని, ఇతర ట్యాంకర్ల ద్వారా గాని ప్రజల నీటి సమస్యను తీర్చాలని కోరారు.